# పరిచయం

★

* రచన : శ్రీ బెలగాం భీమేశ్వరరావు



(రచయితి)

మా అబ్బాయికి ఇంజనీరింగ్ సీట్ వచ్చింది. కాలేజీలో జాయిన్ కావడానికి ఐదువేలుండాలి. చేతిన చిల్లిగవ్వలేదు. నెల నెలా జీతాలందక పోయినా పబ్లిక్ సింపతీతో ఖాతాలకు ఢోకాలేకుండా ఎట్లాగో సంసారం నెట్టుకొస్తున్నాను.

ఉన్నపళంగా ఐదువేలు ఎవరిస్తారు? నేను కొట్టుమిట్టాడుతుండడం చూసినా బాల్య మిత్రుడు తన భార్య మెడలోని బంగారం గొలుసు నా చేతినపెట్టి "బేంక్‌లో పద్దుపెట్టి అవసరం ముందు దాటించు! తరువాత నా వస్తువు నాకు విడిపించి యిద్దువుగాని!" అన్నాడు.

దసరా సెలవులు కావడం వల్ల సెలవుకోసం తంటాలు పడడం తప్పింది. పది అయ్యేసరికి బేంక్‌లో పడ్డాను అకౌంటెంట్ చాలా బిజీగా ఉన్నారు. వరండాలో వేసిఉన్న లాంగ్ బెంచీమీద కూర్చొని నిరీక్షిస్తున్నాను.

ఖాతాదార్లతో బేంక్ అంతా కోలాహలంగా ఉంది. గోడమీద గడియారం ఒంటిగంట చూపుతుంది. అంతలో నాకళ్ళకు ఏడుకొండలు కనిపించాడు.

ఏడుకొండలు నా పాత విద్యార్థి. అప్పుడెప్పుడో బేంక్ రిక్రూట్‌మెంట్‌లో క్లర్క్‌గా అతడు సెలక్ట్ అయ్యాడని విన్నాను, కాని ఈ ఊరే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చినట్టు మాత్రం తెలియదు. నాకు చాలా ఆనందం కలిగింది. నాపని సులువుగా అయిపోతుందని సంబర పడ్డాను.

లాంగ్‌బెంచీ నుంచి లేచి ఏడుకొండలను కలవడానికి ప్రయత్నించాను. ఏడుకొండలు నన్ను చూసీచూడనట్టు తిరుగుతున్నాడు. నా మనస్సు కలుక్కుమంది. లెక్కలు రాని ఏడుకొండలకు ఓపికతో శ్రద్ధగా లెక్కలు నేర్పడం వాటిలో మెలకువలు చెప్పడం గుర్తుకొచ్చింది.

రెండు నిముషాలు ఆశతో అతడివైపే చూస్తూ నిలబడ్డాను. ఇద్దరం ఒకరినొకరం చూసుకోవడం తటస్థించింది. రమ్మని సైగ చేశాను. ఏడుకొండలు నా దగ్గరకు రాక తప్పిందికాదు. విషయం చెప్పాను. "ఈరోజు పనికాదు మాస్టారూ! అకౌంటెంట్ గారు చాల బిజీగా ఉన్నారు. రేపు రండి. చూద్దాం" అని చెప్పి ఏడుకొండలు అప్పుడే వచ్చిన ఒక సేఠ్‌ను నవ్వుతూ పలుకరించి అతడిని అకౌంటెంట్ వద్దకు తీసుకువెళ్ళాడు. నా కళ్ళు బైర్లు కమ్మాయి. ఆ రోజు డబ్బు చేతి కందకపోతే మా అబ్బాయి యింజనీరింగ్ సీట్ సంగతి అంతే.

ఏమి చెయ్యాలో పాలుపోక ఉస్సురంటూ లాంగ్ బెంచీ మీద కూలబడ్డాను, మనసంతా ఆందోళన ముఖం మీద పట్టిన చెమట్లు జేబురుమాలుతో తుడుచుకుంటూ నిలబడ్డాను.

అంతలో ఎదురుగా ఉన్న కౌంటర్ నుంచి మాస్టారూ! అన్న పిలుపు వినిపించింది. నన్నే పిలుస్తున్నట్టు నిర్ధారించుకొని గ్లాస్ విండో వైపు చూశాను. లోపల కుర్చీలో కూర్చుని ఉన్న అతను విష్ చేసి "మీరే మా అమల ట్యూటర్ అట! పని ఏమైనా ఉందా మాస్టారూ" అని అడిగాడు. అతడి ప్రక్కన మెడలో ఫ్లాస్క్‌తో అమల కనిపించింది. అమల నా వద్ద మూడో తరగతి చదువుతూంది.

అణగారిన ఆశ మళ్ళీ చిగురించింది. విషయం చెప్పాను. "ఉండండి!" అంటూ అమల తండ్రి అకౌంటెంట్ వద్దకు వెళ్ళాడు.

నేను ఆశగా అటువైపే చూస్తూ నిలబడ్డాను. రెండు నిముషాలు గడిచింది. అక్కడ నుండి అతను నన్ను పిలిచాడు. ఆనందంతో అకౌంటెంట్ ఉన్న కౌంటర్ వద్దకు వెళ్ళాను.



అకౌంటెంట్‌గారు లోన్ అప్లికేషన్ ఫారం బయటకు తీశారు. బంగారం గొలుసు జేబు నుంచి తీసి అకౌంటెంట్ గారికి అందిస్తూ ప్రక్కనున్న కుర్చీవైపు చూశాను.

సేఠ్ గారి లోన్ అప్లికేషన్ ఫారం నింపుతూ నన్ను చూసిన ఏడుకొండలు గతుక్కుమన్నాడు. విష నవ్వు నవ్వేను.


With the best compliments from :

**Bharath Textiles**

—: Manufacturers of :—

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS

P. B. No. 19, Behind Royal Theatre.

B H A V A N I - 638 301.

Phone : 2581, 3373

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాణాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమయినది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లులేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)